జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 3 | ఆగస్టు | 2025 | పేజీలు : 5



## భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు



- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 2, ప్రజాజ్యోతి:** వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ

మిగతా 2 లో...

సింగరేణిలో పదోన్నతులు , బదిలీలు , మెడికల్ బోర్డుల పేరుతో కోట్ల రూపాయల అవినీతి నడిపి .. కార్మికుల హక్కులపై అరాచకాలు చేసిన అక్రమాల ఆద్యుడు , కుంభకోణ సామ్రాట్ , మాఫియా సామ్రాజ్యానికి ముతామేస్త్రి .., సింగరేణి మాజీ ఉద్యోగి జి . కె . సంపత్ కుమార్ ను ఎట్టకేలకు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు . సుదీర్ఘకాలంగా బ్లాక్ మెయిలింగ్ అండదండలతో అధికారాన్ని ప్రదర్శిస్తూ .. సంస్థ ఉద్యోగుల వృత్తి , భవిష్యత్తుతో చెలగాటమాడిన ఇతగాడిపై తాజాగా నమోదు అయిన కేసులు , అరెస్ట్ సింగరేణి అంతటా ఆనందాల ప్రకంపనలు రేపుతున్నాయి .



2 లో..



# కటకటాల వెనుకకు...
# కుంభకోణ సామ్రాట్

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

● అక్రమల ఆద్యుడు జి.కే సంపత్ అరెస్ట్ ● మాఫియా సామ్రాజ్యానికి ముగింపు సందేశం ● మెడికల్ బోర్డు అన్ ఫిట్ కు పేరుమోసిన వ్యక్తిగా గుర్తింపు ● బ్యాంక్ లో రూ.1.30 కోట్ల అక్రమ లావాదేవీలు ● 2015, 2018 లోనే రెండు ఏసీబీ కేసు నమోదు.. ● కార్మికులకు నయవంచనకు గురిచేయ్యడమే హాబీగా.. నేరాలు చేసిన ఘనుడు.! ● విదేశీ కరెన్సీ వ్యవహారంలో.. విచారణకు ఈడీ..? ● అనుచరుడు రాజేశ్వర్ రావు అరెస్ట్ తో ... ముఠా విచ్చిన్నం ● సంపత్ అరాచకలపై వరుస కథనాలు ప్రచురించిన ప్రజాజ్యోతి ● అదే స్థాయిలో అంతర్గత నిఘా, విచారణ చేసిన సింగరేణి యాజమాన్యం ● అవినీతి శృంఖలలను తొక్కివేయాలన్న లక్ష్యంతో ముందుకు.. ● దీంతో ఒక్కొక్కటిగా కుప్పకూలిన సంపత్ సామ్రాజ్యం ● ప్రజాజ్యోతి కథనాలకు స్పందనల వెల్లువ

## అభివృద్ధే నా మంత్రం...

- నియోజకవర్గ కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకుందాం... ఎమ్మెల్యే జారే
- ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే



2 లో...

## స్నేహం ఓ మధురం ...! స్నేహం ఓ వరం ...!!

- స్నేహబంధానికి అధిక ప్రాధాన్యత..
- కష్ట సుఖాల్లో కలకలం నిలిచేది స్నేహమే
- నేడు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం



స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా..
కడదాక నీడలాగ నిను వీడి పోదురా..
దోస్త్ మేరా దోస్త్ తూహీ మేరా జాన్..
వాస్తవం రా దోస్త్.. నువ్వే నా ప్రాణం"
అంటూ సినీ కవులు కవిత్వం రాసినా..
స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదే...!
అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం.

2 లో..

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## అభివృద్ధే నా మంత్రం

**అశ్వారావుపేట, ఆగస్టు 02, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రాన్ని అత్యధికంగా తీర్చిదిద్దుకున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధిలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఖమ్మం రోడ్డులో రహదారి విస్తరణ పనులకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గుమ్మంగా ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రాన్ని సకల అంగులతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఖమ్మం దేవరపల్లి రహదారి విస్తరణ అవసరం ఉందని, వి కే డి వి ఎస్ డిగ్రీ కళాశాల నుండి వివేకానంద కూడలి వరకు రెండు వైపులా 8.75 మీటర్లు ఉండేలా విస్తరిస్తున్నామన్నారు. అందుకు రూ.10కోట్లు అనుమతులు వచ్చాయని, పనులు ప్రారంభిస్తున్నామన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, మాజీ ఎంపిటిసి వేముల భారతి, నంద్రు రమేష్, అల్లాడి వెంకట రామారావు, మిండా హరిబాబు, నార్లపాటి రాములు, కర్నాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు



(మొదటి పేజీ తరువాయి...)

సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్ లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్ లలో అగ్రస్థానం లో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గారు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు. భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు..

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు




**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 2,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామ య్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కటకటాల వెనుకకు కుంభకోణ సామ్రాట్



**భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 02, ప్రజాజ్యోతి :** సింగరేణిలో పదోన్నతులు, బదిలీలు, మెడికల్ బోర్డుల పేరుతో కోట్ల రూపాయల అవినీతి నడిపి.. కార్మికుల హక్కులపై అరాచకాలు చేసిన అక్రమాల ఆద్యుడు, కుంభకోణ సామ్రాట్, మాఫియా సామ్రాజ్యానికి ముఠామేస్త్రి.., సింగరేణి మాజీ ఉద్యోగి జి.కె. సంపత్ కుమార్ ను ఎట్టకేలకు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. సుదీర్ఘకాలంగా బ్లాక్ మెయిలింగ్ అండదండలతో అధికారాన్ని ప్రదర్శిస్తూ.. సంస్థ ఉద్యోగుల వృత్తి, భవిష్యత్తుతో చెలగాటమాడిన ఇతగాడిపై తాజాగా నమోదు అయిన కేసులు, అరెస్ట్ సింగరేణి అంతటా ఆనందాల ప్రకంపనలు రేపుతున్నాయి. తన అనుచరులతో కలిసి, మెడికల్ ఫిట్ నెస్ బోర్డుల పేరుతో డబ్బు వసూలు, బదిలీలకు ముడుపులు, ఉద్యోగ పదోన్నతులకు అవకతవకల కలయికను రూపుదిద్దిన సంపత్ బ్యాంక్ ఖాతాల్లో రూ.1.30 కోట్లకు పైగా అనుమానాస్పద లావాదేవీలు జరిపినట్టు గతం (2018) లో అధికార వర్గాలు గుర్తించాయి (ఈ లెక్కలు ఇప్పుడు అంచనాలు మించవచ్చు). ఇప్పటి వరకు ఈ నిందితుడిపై రెండు ఏసీబీ కేసులు, విదేశీ కరెన్సీ, మద్యం అక్రమాల ఆధారంగా దర్యాప్తులు కొనసాగుతుండగా.. ఇక ఈడీ రంగంలోకి దిగేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సమాచారం. అయితే సిగారేణి భవన్ లోని ఓ ఉద్యోగి ఫిర్యాదు మేరకు జి.కే సంపత్ ను ప్రస్తుతానికి తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ నడుపుతుండగా, త్వరలోనే ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ (ఎసిబి), ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఈడి) రంగప్రవేశానికి రంగం సిద్ధమవుతోందని విశ్వసనీయవర్గాల సమాచారం. ఇతడి ప్రధాన అనుచరుడు రాజేశ్వర రావుతో పాటు ముగ్గురిని ఇటీవ లే అవినీతి నిరోధక శాఖ అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బాధితులు ఒక్కొక్కరిగా బయటకువ స్తున్నారు. ఇదే సమయంలో సంపత్ అరచాకలపై వరుస కథనాలు ప్రచురించిన ప్రజాజ్యోతి కి అభినందనల వెల్లువ అందుతోంది. ఈ ముఠా మూలాలపై అనేక విస్తృత కథనాలు ప్రచురించిన ప్రజాజ్యోతి పాత్రికేయ పోరాటానికి పలువురు అభినందనలు తేలుపుతున్నారు. అవినీతి వ్యవస్థపై ప్రజా చైతన్యాన్ని రేకెత్తించిన ఈ కథనాలు... అధికార యంత్రాంగాన్ని స్పందింపజేశాయి. ఈ ప్రక్రియలో సింగరేణి యాజమాన్యం కూడా తన పాత్రను బాధ్యతగా నెరవేర్చింది. ఇలాంటి అవినీతి శృంఖలలను తొక్కి వేయాలన్న లక్ష్యంతో గత కొన్ని నెలలుగా అంతర్గతంగా సమాచార సేకరణ, సహకార దశల ద్వారా నిఘా చర్యలు కొనసాగించింది. పరిశుద్ధ పాలనకు అంకితంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం, పత్రికా కథనాలను ఉటంకంగా తీసుకొని సంబంధిత విభాగాలకు విచారణ నివేదికలు అందజేసింది. అందుకే సంపత్ ముఠా చివరికి కట్టడి చేయబడింది. ఈ అంశం పై సింగరేణియులు స్పందిస్తూ.. "ఇలాంటి ముఠాలను తొలగించాల్సిందే... న్యాయం బతికే దిశగా ఇది తొలి అడుగు" అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పత్రికా కథనాలపై స్పందించి తీసుకున్న చర్యలు, అధికారుల లోతైన విచారణ , పోలిసుల నిఘా చర్యలే ఈ ముఠా వ్యవస్థకు పరాభవం తెచ్చాయని విశ్లేషకులు చెబుతున్నారు. పత్రికా పోరాటం – యాజమాన్య స్పందన – కార్యాచరణలో అధికార వ్యవస్థ... ఈ మూడూ కలిసినప్పుడు ఎంతటి చీకటి ముఠా కూడా భగ్నమవుతుందో.. సంపత్ అరెస్ట్ ఉదాహరణగా నిలుస్తోంది.

# స్నేహం ఓ మధురం..! -స్నేహం ఓ వరం..!



**ఇల్లందు, ఆగస్ట్ 2, ప్రజాజ్యోతి:** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా.. కడదాక నీడలాగ నిను వీడి పోదురా.. దోస్త్ మేరా దోస్త్ తూహీ మేరా జాన్.. వాస్తవం రా దోస్త్.. నువ్వే నా ప్రాణం" అంటూ సినీ కవులు కవిత్వం రాసినా.. స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదే...! అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం. స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. అమ్మ, నాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు, అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చినా స్నేహితులను మాత్రం మననే ఎంచుకోమన్నాడు. అందుకే మంచి స్నేహాన్ని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుంది.

### స్నేహితుడి కోపాన్ని.. లోపాన్ని భరించడమే నిజమైన స్నేహం..

ఎదుటి వాడిలోని కోపాన్ని, లోపాన్ని భరించే వాడే నిజమైన స్నేహితుడు అంటారు. స్నేహం అనేది ఇలా ఉండాలి.. అలా ఉండాలి అంటూ దానికి ఒక నిర్దిష్టమైన లెక్కలు, అంచనాలు ఉండవు. మనకు గురువులా బోధించి, దారి చూపి, తప్పు చేసినప్పుడు మందిలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు. మంచి స్నేహితుల మధ్య ఎటువంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవు. అవసరమైనప్పుడు నిస్సంకోచంగా తమ కష్టసుఖాలు ఒకరికొకరు పంచుకుంటారు. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి వెన్నలా చల్లదనాన్ని, ప్రశాంతతను కలిగించే దివ్య ఔషధం స్నేహం. తమకు అవసరమైనప్పుడు కనీసం మాట సాయం చేయడానికైనా ఆప్తమిత్రులు ఉన్నారనే భావం మన కష్టాల తీవ్రతను తగ్గిస్తుంది. వారితో చర్చించి సమస్యకు పరిష్కారం కనుక్కొనాలనే ఆలోచనను కూడా కలిగిస్తుంది.

### కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహం

ప్రతీ రోజు మాట్లాడుకోకున్నా అవసరమైనప్పుడు మనకు ధైర్యం, ఓదార్పు చెప్పే నేస్తం ఉన్నాడనే నమ్మకం మనకు కొండంత ధైర్యాన్ని, మనసుకు ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే నిజమైన స్నేహితుడు కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉంటాడని అంటారు. ఒక్కోసారి కుటుంబ సభ్యులతో కూడా చెప్పుకోలేని సమస్యలను ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించుకోవడం స్నేహితుల మధ్య జరిగే అతి సాధారణ ప్రక్రియ. ఇక ఈ స్నేహితుల రోజు వెనుక ఉన్న కథ ఏంటో ఒకసారి తెలుసుకుందాం..! 1935వ సంవత్సరం ఆగస్ట్ మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు ఆ తరువాత రోజైన ఆదివారంనాడు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని 'ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే'గా ప్రకటించింది.

### సృష్టిలో అమ్మ తర్వాత కమ్మనైన పదం స్నేహం..!

ఇక అప్పటినుంచి ఈ ఫ్రెండ్‌షిప్ డే అలా అలా వ్యాపిస్తూ విశ్వవ్యాప్తమయ్యింది. స్నేహం అనేది ఇద్దరు పరిచయస్తుల మధ్య మాత్రమే ఉండే బంధం కాదు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, ప్రతీ వ్యక్తిలో ఉండాల్సిన ముఖ్యమైన భావన. స్నేహం అనేది ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల మధ్య పొరపచ్చాలు తగ్గి ఒకరినొకరు అర్థం చేసుకుని మసులుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. దీనివలన సమస్యలు తీవ్ర రూపం దాల్చకముందే పరిష్కారమవుతాయి. స్నేహంగా ఉన్నప్పుడు అనుమానం, కోపం, ద్వేషం కూడా దరిదాపులకు రావడానికి జంకుతాయి. కాని ఒక్కోసారి స్నేహం కూడా దుర్వినియోగం అయ్యే అవకాశాలు చాలా ఉంటాయి. అందరినీ స్నేహితులని నమ్మి మోసపోవడం కంటే ముందే జాగ్రత్త పడడం మంచిది.

### స్నేహాన్ని అడ్డం పెట్టుకుని మోసం చేసే నకిలిగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

ప్రతీదానికి మంచి చెడు ఉన్నట్టే స్నేహం విషయంలోనూ ముందు జాగ్రత్త, నమ్మకం చాలా ముఖ్యం. యువతీ, యువకులే కాక అరమరికలు లేని స్నేహానికి గుర్తుగా ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం ఎంతో ఉత్సాహంగా ఈ రోజును జరుపుకుంటారు. ఈ రోజుల్లో 'అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం' యువత మధ్య పెద్ద క్రేజ్‌గా మారింది. తమ స్నేహితులను కలవడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తారు. స్నేహితుల ఇళ్లకు వెళ్లి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కడుతుంటారు. ఇలాగే స్నేహంలోని సరిగమలను ఆస్వాదిస్తూ.. చిన్నా, పెద్దా బేధం లేకుండా... ఈ స్నేహ మధురిమలను కలకాలం నిలుపుకోవాలని మనసారా కోరుకుందాం. ప్రతి ఒక్క స్నేహితులు ఎంతో ఆనందగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆశిద్దాం.

# నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం
- సన్న బియ్యం పథకంతో పేదవాడు కడుపునిండ అన్నం తింటున్నాడు
- నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం



**పినపాక, ఆగష్టు 02(ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు . శనివారం మండల పరిధిలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణలక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటావన్నారు.రేషన్ కార్డు అనేది సామాజిక భద్రత కలిగించేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందివ్వటం జరుగుతుందని, పథకంతో పేదవాడు కడుపునిండా తింటున్నాడన్నారు.ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం అని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకుంటే చెత్తబుట్టలో పడేశారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి రేషన్ కార్డులు అర్హత లను బట్టి మంజూరు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. రైతాంగం కోసం గత ఏడాదిన్నర కాలంలో లక్ష 5 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని తెలిపారు.ధరణి పేరుతో ఉన్న విధానాన్ని సవరించి భూ భారతి పేరుతో సమస్యల పరిష్కారంకు కృషి చేసినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారని ,కోట్ల మంది మహిళలు ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణాలు చేశారన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేదలకు బిల్లు కట్టే అవసరం లేకుండా ఉండడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రూపాయలను రుణ మాఫీ చేశామని తెలిపారు. అనంతరం నూతన రేషన్ కార్డులను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను , కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇల్లులు తమకు రాలేదని కొంతమంది తెలపగా దరఖాస్తు చేసుకోవాలని అర్హత గల ప్రతి ఒక్క వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లులు అందించడం నిరంతర ప్రక్రియ అన్నారు. నియోజకవర్గానికి 4,000 ఇల్లు మంజూరు చేసామని తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడిగిన వెంటనే నియోజకవర్గానికి అదనంగా 2500 ఇళ్లను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, తహసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై డ్యూటీ శివకుమార్, ఎంఈఓ నాగయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోర్స ఆనంద్, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు





**భద్రాచలం టౌన్, ఆగష్టు 2(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని స్థానిక క్రాంతి విద్యాలయంలో ఆగస్టు 3న స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్యార్థులుసొంతంగా ఫ్రెండ్షిప్ బ్యాండ్లు తయారు చేసుకుని వచ్చి విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు విద్యార్థులకు, ఉపాధ్యా యులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులు, ఉపా ధ్యా యులు అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి స్నేహితుల అనుబంధం మనిషి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేస్తుంది అని అన్నా రు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహబంధాలను మరింత పటిష్టం చే యడం, ఒకరినొకరు గౌరవించడం, మైత్రి భావన పెంపొందించడం లక్ష్యం అ ని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలనుఆకస్మికంగా తనిఖీ

- జిల్లా మలేరియా అధికారిని స్పందన





**టేకులపల్లి,ఆగష్టు 02,ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ ప్రభుత్వ వైద్యశాలను జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ స్పందన ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ల్యాబ్ లో చేస్తున్న రక్త పరీక్షల వివరాలను అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులని పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ రాజుకి తగిన సూచనలు సలహాలు ఇచ్చి జ్వరం లక్షణాలు ఉన్న వారికి డెంగ్యూ మలేరియా నిర్ధారణ కొరకు త్వరితగతిన ఫలితం తేలే ఆర్డిటి పరీక్షలు నిర్వహించి ఎలీసా పరీక్ష నిర్ధారణ కొరకు తెలంగాణ హబ్ పరీక్షా కేంద్రానికి రక్త నమోనాలను పంపించవలసిందిగా వారు ఆదేశించారు. ఈ వారు సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఈ సీజన్ లో వచ్చే వ్యాధులపై బాగా దృష్టి పెట్టాలి అని తెలిపారు. అలాగే దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై దోమలు పుట్టకుండా పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి అవసరమైన రక్షణ చర్యలపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని వారు సిబ్బందికి తెలిపారు. ప్రతి శుక్రవారం , మంగళవారం డ్రై డే విధిగా నిర్వహించాలని జ్వర పీడితులను గుర్తించడానికి ప్రతి నెల 7వ తారీకు నుండి 17వ తారీకు వరకు గ్రామాలలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని గత సంవత్సరం డెంగ్యూ, మలేరియా నమోదైన హై రిస్క్ గ్రామాలలో ప్రత్యేక సర్వే చేసి అనుమానితుల్ని గుర్తించి తగు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించాలని పారామెడికల్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య సిబ్బంది సహకారం తీసుకొని గ్రామాలలో చెత్తాచెదారం నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల ఈ సీజనల్ వ్యాధుల్ని మనం సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని డాక్టర్ స్పందన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, ఆరోగ్య విస్తరణాధికారి దేవా స్టాఫ్ నర్స్ జగదాంబ,సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య సింగ్ ,ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఫార్మసిస్ట్ కిరణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దేగల భౌతికకాయానికి మాజీ జడ్పీటీసీ నివాళులు



**బూర్గంపహాడ్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముసలిమడుగు పంచాయతీ సందెళ్ల రామాపురం గ్రామానికి చెందిన దేగల కోటేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆయన నివాసానికి వెళ్లి దేగల కోటేశ్వరరావు భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం దహన సంస్కారాల కోసం రూ.10వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుర్సం వెంకన్న, భూక్యా మోహన్, వాసం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ నూతన కార్మిక సంఘం ఎన్నిక



**టేకులపల్లి,ఆగష్టు02, ప్రజాజ్యోతి:** మండలం కేంద్రం ఐఎఫ్టియు అనుబంధ సంఘమైన భవన నిర్మాణ కార్మిక నూతన మండల కార్యవర్గం శనివారం ఎన్నుకున్నారు.భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడుగా ధరావత్ బాక్సింగ్,కార్యదర్శిగా కానుగుల వెంకన్న,ఉపాధ్యక్షులు బండారి మధు,మెండు వినోద్,సహాయ కార్యదర్శిలుగా పెనకా సత్యనారాయణ,ఆత్మకూరి శ్రీనివాస్,కోశాధికారిగా బండారి శ్రీను లతోపాటు 17 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా కార్యదర్శి డి.ప్రసాద్ తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత దీక్షలను జయప్రదం చేయాలి

- తెలంగాణ జాగృతి ఇల్లందు నియోజకవర్గ నాయకులు పిలుపు



**టేకులపల్లి,ఆగష్టు 02,ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధ హక్కులు కల్పించేవరకు తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని ఇల్లెందు నియోజకవర్గ జాగృతి అధ్యక్షులు మాలోత్ రాజేందర్ నాయక్ అన్నారు.శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్లు ఆమోదం కోసం హైదరాబాద్ లో ఈనెల 4,5,6,7 వ తేదీలలో జరిగే తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత నిరాహార దీక్ష పోస్టర్లను తెలంగాణ జాగృతి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని గత సంవత్సర కాలంగా కవిత జాగృతి సంస్థ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నారు అని అన్నారు.ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగా హడావుడిగా క్యాబినెట్లో ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఆరోపించారు. రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు తెలిపారు. హైదరాబాదులో ఎమ్మెల్సీ కవిత నిరాహార దీక్షను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాగృతి విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షులు సురేష్ జాగృతి మండల కన్వీనర్ ఆమేడ రేణుక,నాగ భూషణం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లాలు నాయక్, అరవింద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- బహుజన విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేస్తున్న ప్రభుత్వాల వైఖరి నశించాలి
- బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాజశేఖర్



**భద్రాచలం టౌన్, ఆగష్టు 2(ప్రజాజ్యోతి)** బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బిఎస్ఎఫ్ఐ కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని, బహుజన విద్యార్థి విద్యార్థుల భావితరాల భవిష్యత్తును అంధకారంలో నెట్టివేస్తుందని, తక్షణమే విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్పు విడుదల చేయాలని,హాస్టల్ సమస్యలను పరిష్కరించి, గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్ఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి దాసరి రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు సిలుముల అజయ్ పాల్గొని నూతనంగా జిల్లా కమిటీ లోకి భద్రాచలం. తుమ్మగూడెం. చర్ల. వెంకటాపురం. వాజేడు. మండలాల అధ్యక్ష ఉపాధ్యక్షులను విద్యార్థి నాయకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా ఎన్నిక కాబడిన నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ బహుజన విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతకై పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రధానంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బహుజన సామాజిక వర్గాల పిల్లల భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. లేనియెడల బహుజన కులాల విద్యార్థినీ విద్యార్థులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి స్థానిక సంస్థల ఎన్నికల్లో చెబుతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు మరియు జిల్లా కమిటీ వారు పాల్గొన్నారు.

## కందిపాడులో ఆరోగ్య శిబిరం



**చర్ల , ఆగష్టు 2, ప్రజా జ్యోతి :** చర్ల మండలంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (కొయ్యూరు) లో చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మలేరియా ప్రభావిత ప్రభావిత ప్రాంతమైన కందిపాడులో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ ఆరోగ్య శిబిరంలో 36మంది ఆరోగ్య సేవలు పొందటం జరిగినది. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ వర్షాకాలం మలేరియా, డెంగ్యూ,టైపాయిడ్ వ్యాధులతో తో పాటు వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉంది అని కనుక జాగర్తగా ఉండాలనినీరు వేడిచేసిన తరువాతే త్రాగాలని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం కె జి బి జి స్కూల్ లో ఆరోగ్య శిభిరం నిర్వహించి 86 మందికి వైద్య పరీక్షలు చేసి వైద్యం అందించి విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించటం జరిగినది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ రామ్ ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ తులసి, కుమారి, భద్రమ్మ,స్వప్న ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లందులో జయశంకర్ జయంతిని నిర్వహించాలి



**ఇల్లందు, ఆగస్ట్ 2, ప్రజాజ్యోతి:** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఇల్లందు ఏరియాలో నిర్వహించాలని సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైజనింగ్ ఆఫీసర్ నాగ శేషు సూచనల మేరకు శనివారం ఏరియా జియం వీసం కృష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా అధ్యక్షుడు పులి పూర్ణచందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వేడుకలను రాష్ట్ర ఉత్సవంగా జరుపుకునేందుకు సింగరేణి కాలరీస్ ఒక సర్కులర్ జారీ చేసిందన్నారు. ఇల్లందు ఏరియాలో కూడా ఉత్సవాలు ఘనంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు రామ్మూర్తి, వీటీసీ మేనేజర్ మహేష్, నాయకులు యాదగిరి, బి. కోట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు సంజీవిని



**టేకులపల్లి,ఆగష్టు02, ప్రజాజ్యోతి:** ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు అందులో భాగంగా తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా టేకులపల్లి సెక్టార్ లో సూపర్వైజర్ కే .అనురాధ ఆధ్వర్యంలో శనివారం కుంటల అంగన్వాడి కేంద్రం లో ముర్రుపాల ప్రాముఖ్యత గురించి అలాగే కేవలం 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు తప్పనిసరిగా తాగించాలన్నారు.ముర్రుపాలలో అందులో ఉండే ప్రొటీన్లు, ఫ్యాటీ యాసిడ్స్, లాక్టోజ్, విటమిన్లు, ఇమ్యూనో గ్లోబ్యులిన్స్ బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు, రోగనిరోధక వ్యవస్థ బలపడేందుకు తోడ్పడుతాయన్నారు. అలాగే వ్యాధుల నుంచి రక్షణ కలిగిస్తాయన్నారు. బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం స్వప్న ,అంగన్వాడీ టీచర్స్ శకుంతల, అనసూర్య, ఆశా వర్కర్స్ లక్ష్మి ,సులోచన , తల్లులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల విధానం సరికాదు



**ఇల్లందు, ఆగస్ట్ 2, ప్రజాజ్యోతి:** గిరిజన రైతు బానోతు శంకర్ ను దౌర్జన్యంగా నిర్బంధించిన సింగరేణి అధికారుల విధానం సరైంది కాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న పాత పూసపల్లి గ్రామ శివారులో బానోత్ శంకర్ తాను సొంత భూమిలో వ్యవసాయం చేస్తున్న తరుణంలో సింగరేణి ఎస్ అండ్ పిసి అధికారులు, సిబ్బంది వచ్చి బానోత్ శంకర్ పై దురుసుగా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా సింగరేణి వాహనంలో దౌర్జన్యంగా తీసుకుపోవడం జరిగిందన్నారు. ఎస్ అండ్ పీసీ కార్యాలయానికి తీసుకెళ్లి శంకర్ పై ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ముగ్గురు మావోయిస్టులు అరెస్ట్



**చర్ల , ఆగష్టు 2( ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కింద శనివారం డి ఆర్ జి బీజాపూర్, కోబ్రా 202, 202 , సి ఆర్ పీ ఎఫ్ 222 బెటాలియన్ల సంయుక్త బృందం పెద్దకోర్మ మరియు బోడ్లా పుస్నార్ మధ్య అటవీ ప్రాంతం నుండి ముగ్గురు క్రియాశీలక మావోయిస్టులను అరెస్టు చేసింది. అరెస్టు ఐన మావోయిస్టు నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు, అడవిలో దాచిన మావోయిస్టు యూనిఫాం, రక్బ్యాక్, మావోయిస్టు సాహిత్యం, పౌచ్, బెల్ట్ ఒక కలర్ ప్రింటర్ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన మావోయిస్టులు కల్లు హప్కా, సుక్కి హేమ్లా ,సోమ ఉయికా (జంతానా సర్కార్ సభ్యుడు) అరెస్టయిన మావోయిస్టులు 29/07/2025న బీజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దకోర్మా–బోడ్లా పుస్నార్ అడవిలో జరిగిన ఎన్కౌంటర్ సంఘటనలో పాల్గొన్నారు. కొత్వాలి బీజాపూర్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ ఐన మావోయిస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, వారిని జ్యుడీషియల్ రిమాండ్పై గౌరవనీయ కోర్టు ముందు హాజరుపరిచారు .

## ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేసేంతవరకు పోరాటం ఆగదు

- టీఎస్ ఎన్పీడీసీఎల్ రాష్ట్ర కార్యదర్శి బొల్లి వెంకటరాజు
- ఈ నెల 5న భద్రాచలం పట్టణంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం
- హాజరుకానున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్, స్వామి

**భద్రాచలం టౌన్, ఆగష్టు 2 (ప్రజాజ్యోతి ):** ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేసేంతవరకు పోరాటం ఆపేది లేదని ఈనెల 11 వ తారీఖున టీ వి ఏ సి జేఏసీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ యాజమాన్యంతో జరుగుతున్న చర్చలు సానుకూలంగా రానిపక్షంలో ఏ క్షణమైన నిరదిక సమ్మెకు వెళ్లేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి బొల్లి వెంకటరాజు పిలుపునిచ్చారు. శనివారం అయిన పత్రిక ముఖంగా మాట్లాడుతూ ఈనెల 5వ తారీఖున పట్టణంలోని గుప్త ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నామని ఆ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అయినకె. ఈశ్వర్ రావు, ఎన్ స్వామి లు హాజరవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రధాన నాయకత్వం హాజరుకానున్న ఈ సమావేశంలో ఆర్టిజన్ కార్మికుల సమస్యలతో పాటు బిల్ కలెక్టర్స్ మీటర్ రీడింగ్ కార్మికులు, ఎస్ పి ఎమ్ , అన్ మాన్ వర్కర్స్, ఓ అండ్ ఎమ్, ప్రోవిన్షియల్ ఉద్యోగుల సమస్యలపై కూడా జనరల్ బాడీ సమావేశంలో చర్చించుకుంటామని తెలిపారు. విద్యుత్ సంస్థలో యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా విలేజ్ వర్కర్లను 1998, 2002, రెండు దఫాలుగా లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితంగానే పర్మనెంట్ చేశారని 2007 రాజశేఖ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో 7114 జూనియర్ లైన్మెన్ పోస్టులు కాంట్రాక్ట్ కార్మికులతోనే పర్మిట్ చేపించుకున్నామని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఆర్టిజన్ కార్మికుల సమస్యలతో పాటు విద్యుత్ రంగంలో కార్మికుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు రూపొందించుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నామని ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అట్టి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరుకానున్న ఈ సమావేశానికి ప్రతి కార్మికుడు విధిగా హాజరై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని బొల్లి వెంకటరాజు పిలుపునిచ్చారు.

# ఆదివాసీ చరిత్ర నేటితరానికి ఆదర్శమయ్యేలా ఇలవేల్పుల గ్రంథం రూపొందిస్తున్నాం : ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఆగస్టు 2,ప్రజాజ్యోతి :** ఆదివాసీల చరిత్రను, ఆచార సాంప్రదాయాలను నేటితరానికి తెలియచేప్పేందుకు ఇలవేల్పుల గ్రంథం రూపొందిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలో పీఎంఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో ఆదివాసీ కోయ ఇలవేల్పుల చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాల గ్రంథస్థం కోసం తలపతులు, ఆర్తి బిడ్డలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ వర్తమాన కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రాబోయే తరానికి ఆదివాసుల చరిత్ర పూర్తిస్థాయిలో తెలుసుకోవడానికి, మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పూజా విధానం అంతరించిపోకుండా నేటితరానికి ముందు తరాలకు, ఖండాతరాలకు తెలిసేలా 5 గోత్రాలు, ఇలవేల్పులకు సంబంధించి తలపతులను, ఆర్తి బిడ్డలను బృందాలుగా ఏర్పాటు చేసి మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో చరిత్ర సేకరించడం జరిగిందన్నారు. ఒక్కో ఆదివాసీ తెగలకు సంబంధించి గిరిజనుల ఆచార వ్యవహారాలు, పండుగలు, పూజా విధానం, ఆహార నియమాలన్నీ క్రోడీకరించి గిరిజన తెగల పాతతరం పెద్దమనుషులను సంప్రదించి సేకరించామని తెలిపారు. ఈ ఐదు బృందాలు సేకరించిన ఇలవేల్పుల చరిత్రను వివిధ తెగల తలపతులకు, ఆర్తి బిడ్డలకు విపులంగా వివరిస్తారని, చరిత్ర ఉన్నదీ..లేనిదీ ఖచ్చితంగా తెలియచేయాలని, తలపతులు సూచించిన విధంగా ఈ గ్రంథాన్ని రూపొందిస్తామని, ఏమైనా తప్పులుంటే సరిదిద్దుతామన్నారు. ఈ ఇలవేల్పుల చరిత్ర వెయ్యేళ్లయినా చెక్కు చెదరకుండా జాగ్రత్తపర్చడానికి ప్రయత్నిస్తున్నామని, మార్పులుంటే తెలిపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమేష్, రిటైర్డ్ ఏసీఎంవో రమణయ్య, మ్యూజియం ఇన్చార్జ వీరాస్వామి, తలపతులు, ఆర్తి బిడ్డల సంఘ నాయకులు జగపతిరావు, కోటేశ్వరరావు, చలపతిరావు, పోషాలు, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, కొత్తగూడెం జిల్లాల తలపతులు, ఆర్తిబిడ్డలు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల ప్రజలు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు







**భద్రాచలం, ఆగస్టు 2, ప్రజాజ్యోతి :** గోదావరి వరదల సమయంలో ముంపు ప్రాంతాల ప్రజలు అకస్మాత్తుగా వరదలు పెరిగినప్పుడు పోలీసులు, అధికారులకు సమాచారం అందిస్తే వెనువెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని రంగంలోకి దింపి ప్రజలను కాపాడే అవకాశం ఉంటుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సబ్కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల సమయంలో భద్రాచలం, దుమ్ముగూడెం, బూర్గంపహాడ్ మండలాల్లో ముంపునకు గురయ్యే ప్రజలకు పోలీస్, రెవెన్యూ సిబ్బంది తీసుకునే చర్యలపై ఆర్డీవో దామోదర్రావుతో కలిసి ఎన్డీఆర్ఎఫ్ బృందం సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనుకోకుండా వరదలు ఎక్కువైనప్పుడు ప్రజలు ముంపు పరిస్థితిని అధికారులకు వివరించాలని, గోదావరి వరదకు కొట్టుకుపోతున్న సమయంలో లైఫ్ జాకెట్ల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలిరావచ్చన్నారు. గ్రామాల్లో వాగులు, వంకలు పొంగుతూ ఉంటాయని, వాగు దాటేటప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు ఎవరైనా తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి వాగులు దాటాలన్నారు. గోదావరి వరదలకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ బృందం డెమో ద్వారా తప్పనిసరిగా గ్రామాల్లో ప్రజలకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో మనుషులు, పశువులు నీటిలో కొట్టుకుపోతుంటే ప్రాణనష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందంపై ఉందన్నారు. అదేవిధంగా సీపీఆర్కు సంబంధించిన అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వరదల్లో కొట్టుకుపోతున్న వారిని ఎలా కాపాడాలో డెమో ద్వారా ప్రాక్టికల్గా ఎన్డీఆర్ఎఫ్ బృందం సమావేశానికి వచ్చిన అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో డీటీ ధనియాల వెంకటేశ్వరరావు, ఎన్డీఆర్ఎఫ్ టెన్త్ బెటాలియన్ డీఎఫ్వోలు ఇమజ్, కోటేశ్వరరావు, మంగరాజు, నరేందర్, రెవెన్యూ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల భద్రతపై బొగ్గు గనుల మౌనం

- మహిళలకు సౌకర్యాల లోపంపై కార్మిక సంఘం బిఎంఎస్ ఆగ్రహం
- గనుల వద్ద సమావేశం, తక్షణ చర్యలకు డిమాండ్
- గెట్ మీటింగ్ లో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్

**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్ట్ 2, ప్రజాజ్యోతి ;** సింగరేణితో పాటు దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల భద్రత, సౌకర్యా లపై ఆయా యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందంటూ బిఎంఎస్ కార్మిక సంఘం గళమెత్తింది. సింగరేణిలో మహిళ ఉద్యోగుల కోసం కనీస మౌలిక వసతులు కూడా లేని పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యంలో, కార్పొరేట్ ఏరియాలోని వర్క్ షాప్ వద్ద సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. పిట్ సెక్రటరీ రాజేష్అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు పి. మాధవ నాయక్, స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్ పవన్ కుమార్, యూనియన్ ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్, కార్పొరేట్ ఉపా ధ్యక్షులు జీవి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఇందులో భాగంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగుల సాధికారత కేవలం ప్రకటనలకే పరిమితమవుతోందని, వాళ్ళకి కనీసం భద్రత, గౌరవంలేకుండా పోతుందని ఆవేదన చెందారు. ప్రాక్టికల్గా గనుల్లో పనిచేస్తున్న మహిళలకు చేంజింగ్ రూమ్ లు, పరిశుభ్రమైన వాష్రూములు, తాగునీటి సౌకర్యం లేని పరిస్థితి ఉందని ఆరోపించారు. 50 మందికి పైగా ఉద్యోగు లు ఉన్న సంస్థల్లో మాతృత్వ హక్కుల కోసం మేటర్నిటి బెన్ఫిట్స్ (సవరణ చట్టం 2017) ప్రకా రం డే కేర్ కేంద్రాలు ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తూ, కంపెనీ ఈ చట్టాన్ని పాటించడం లేదని విమర్శించారరు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం ,2013 మేరకు ప్రత్యేక మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని, ఆ బాధ్యతను యాజమాన్యం పూర్తిగా విస్మరిస్తోంది'' అని ధ్వజమెత్తారు. మహిళలకు సమాన హక్కులు – సమాన గౌరవం అనే నినాదాన్ని బొగ్గు సంస్థలు మాటల్లో కాదు, కార్యాచరణలో చూపించాలని, లేకపోతే మహిళ మణుల హక్కుల కోసం ఏబీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత తీవ్రంగా సాగుతుంది'' అంటూ పి. మాధవ నాయక్ హెచ్చరించారు. ఇందులో భాగంగా మహిళ ఉద్యోగుల శ్రేయస్సు , హక్కుల కోసం పలు డిమాండ్ లను తెలిపారు అవీ: అన్ని గనుల్లో చేంజింగ్ రూమ్ లు ఏర్పాటు చేయాడం , పరిశుభ్రమైన మహిళా వాష్రూములు ఉండేలా చూడడం, తాగునీటి సదుపాయాలు మెరుగుపరచేల చర్యలు తీసుకోవడం, మహిళా ఉద్యోగుల పిల్లల కోసం డే కేర్ కేంద్రాలు ఏర్పాటు, లైంగిక వేధింపుల నివారణ కమిటీని ఏర్పాటు చేయడం , ఈ సమావేశంలో మొగిలి పాక రవి, సంగం చందర్, రాజమౌళి, ఇసాక్, శ్యాంలాల్, ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేశ్, భీమా తదితరులు పాల్గొన్నారు.



## వారోత్సవాల నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు



**టేకులపల్లి,ఆగస్టు02,ప్రజాజ్యోతి:** మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో టేకులపల్లి లోని హై స్కూల్ ఎదురుగా పోలీసులు వచ్చిన ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సీఐ బత్తుల సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఎస్ఐ ఆలకుంట రాజేందర్ సిబ్బందితో కలిసి ముమ్మరం గా వాహన తనిఖీలు చేస్తూ రహదారిపై వస్తున్న ప్రతి యొక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు.వాహనదారుడు బయటకు వచ్చేట ప్పుడు తమ వాహనంకు సంబందించిన ధ్రువపత్రాలను వెంట తీసుకోని రావాలని వాహనదారులకు పోలీసులుసూచించారు.అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకొని ఆధార్ కార్డు,వాహన పత్రాలు పరిశీలించారు. ఈతనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఇల్లందు, ఆగస్ట్ 2, ప్రజాజ్యోతి:** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, యువత బానిసవుతున్న డ్రగ్స్ నీలం పట్ల నేటి యువత, ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్, స్టూడెంట్స్ కౌన్సెలింగ్ సమక్షంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కావద్దని, మంచి ప్రవర్తనతో మెలగాలని కోరారు. మీ మీద మీకు నమ్మకం ఉంటే ఉన్నతమైన స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడతారని, సైబర్ నేరగాళ్లు పంపించే లింక్స్ ను ఓపెన్ చేయవద్దని, ఏదైనా అత్యవసరమైతే 100 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కళాశాల ప్రిన్సిపాల్ నీరజ, ఎన్ఎస్ఎస్ యూనిట్ – 1 ప్రోగ్రామ్ అధికారి తొర్తి జాన్, స్టూడెంట్ కౌన్సిలర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి కాలం ప్రసాద్ బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## బెస్ట్ ఇన్నోవేషన్ పర్సన్ గా రాజశేఖర్ కు ఘన సన్మానం



**ఇల్లందు, ఆగస్ట్ 2, ప్రజాజ్యోతి :** ఇల్లందు మండలంలోని కరెంట్ ఆఫీస్ ఏరియా అసిస్టెంట్ లైన్మెన్ విధులు నిర్వహిస్తున్న B. రాజశేఖర్ ఫీల్డ్ లో ప్రమాదాల బారిన పడకుండా కనిపెట్టిన ఎర్త్ రాడ్ చూసి అందరి మెచ్చుకొని బెస్ట్ ఇన్నోవేషన్ పర్సన్ గా రాజశేఖర్ ను శనివారం ఇల్లందు సబ్ డివిజన్ ఏడిఈ కోటేశ్వరరావు, టౌన్ ఏ ఈ సతీష్, ఇల్లందు రూరల్ ఏఈ హసీనా లు శా లువాలతో ఘనంగా సన్మానించారు. గుండాల ఏఈ జగదీ ష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నాగయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు చలమయ్య, రాధాకృష్ణ, శ్రీను, చారి, సబ్ ఇంజనీర్లు, లైన్మెన్లు పాల్గొన్నారు.